ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 21 ఫిబ్రవరి,2024,పేజీలు 8

## కౌంటింగ్‌కు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### ● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ ప్రక్రియ కొరకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్లు, ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రం వద్ద రక్షణ చర్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ కొరకు స్టాటిక్, వీడియో, ఫ్లయింగ్ సర్వేయలెన్స్, అకౌంటింగ్ బృందాలతో పాటు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులు, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని విభాగాలలో అధికారులు, సిబ్బందిని నియామించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియను పూర్తి భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం ఉపేక్షించేది - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్, భూగర్భ, మైనింగ్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మల్, సారంగాపూర్, దిలావార్ పూర్, సోన్, లక్ష్మణ చాంద మండలంలో అధికంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని నియంత్రణ కు చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ ల్, పంచాయతీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి ఇసుకఅక్రమరవాణాచేసేవాహనాలను సీజ్ చేయాలనీ, ప్రభుత్వనిబంధనలమేరకు అపరాద రుసుమువిధించాలని సూచించారు. ఇసుక అవసరంఉన్నవారు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల నుండి అనుమతులు పొందాలని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ లు పర్యవేక్షించాలని, ప్రతిగ్రామంలో టాం టాం నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమించేవారిపై కఠినచర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అలాగే జనన, మరణ తదితర ధ్రువీకరణ పత్రాలను పెండింగ్ లో ఉంచకుండా నిర్దేశించిన సమయంలోగా జారీ చేయాలనీ సూచించారు. ధరణి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అలాగే 27, 28 ప్యాకేజి లో భాగంగా చేపట్టిన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. రోడ్లు భవనాలు, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనుల సత్వరం చేపట్టాలన్నారు. అనంతరం వివిధ రెవెన్యూ అంశాలపై మండలాల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఆర్ ఓ, బి గంగయ్య, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికి ఆదర్శప్రాయం

### -జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్

**ఆదిలాబాదు,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్**

గిరిజనుల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక రాంలీలా మైదాన్‌లో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఓ ఐటీడీఏ ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే జాదవ్ అనిల్, వెడ్మా బొజ్జు , ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాథోడ్ సురేష్ నాయక్, జనరల్ సెక్రెటరీ బానోత్ గజానంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. తరువాయి..5లో



## బుధవారం జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు

**నిర్మల్ ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు బుధవారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం తెలిపారు. వచ్చే ఏప్రిల్ 13వ తేది రెండవ శనివారం పని దినంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు గమనించాలని సూచించారు.



## భరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోండి

**నిర్మల్ ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని మహిళలు, చిన్నారుల సంరక్షణ కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భరోసా కేంద్రం (డిసిఆర్బి)ఎస్సై సుమలత తెలిపారు. మహిళలు చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులపైనిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.బాధితులకు పూర్తిగా ఆశ్రయం కల్పించి న్యాయం చేస్తామని తెలిపారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



సూర్య



# పార్లమెంటు ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించి అధికార యంత్రాంగంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఆర్డిఓ లోకేశ్వర్ రావుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో లోకసభ ఎన్నికలు 2024 నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని సిర్పూర్,ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు ఫారం ఆరు ఏడు ఎనిమిది ద్వారా మొత్తం 24 వేల 14 దరఖాస్తులు రాగా 21 వేల 332 దరఖాస్తులను విచారించి ఆన్లైన్లో వివరాలు నమోదు చేయడం జరిగిందని 720 దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తిరస్కరించడం జరిగిందని తెలిపారు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఏజెంట్లను నియమించి బూతు స్థాయి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు



సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు నివేదికను భారత ఎన్నికల సంఘానికి పంపించడం జరిగిందని సంబంధిత అనుమతులు జారీ అయిన వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల కొరకు అవసరమైన బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉంచడంతోపాటు 35% అదనంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## .... ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి

## .... జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే




**కాగజ్ నగర్,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే పిలుపునిచ్చారు మంగళవారం సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ పి ఎం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఇంటి గ్రేటెడ్ పేపర్ అండ్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ వేస్ట్ వైస్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక కృషి చేస్తుందని అందులో భాగంగా పలు గ్రామపంచాయతీలు పట్టణంలో అవగాహన కార్యక్రమాలు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు చైతన్యం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు నడుం బిగించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ముందుకు రావాలని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాగజ్ నగర్ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల ఓటర్లు 100% పోలింగ్ జరిగే విధంగా చూడాలని ప్రతి ఒక్క ఓటర్ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి కాగజ్నగర్ ఆర్డిఓ సురేష్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య తాసిల్దార్ కిరణ్ కుమార్ సిర్పూర్ పేపర్ మిల్ యూనిట్ హెడ్ ఏకే మిశ్రా తో పాటు గ్రామస్తులు వినియోగదారులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాల అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కర్ణపేట, నెల్కివెంకటాపూర్, కన్నెపల్లి, గూడెం గ్రామపంచాయతీలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి పర్యటించి ఆయా గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్లు, అంతర్గత రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు ప్రతి ఇంటి నుండి పొడి, తడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి అందులో ఉపయోగకరమైన చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించాలని, ఇందులో తయారు చేయబడిన కంపోస్టు ఎరువును నర్సరీలలో మొక్కలను వినియోగించాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వేసవి కాలం సమీపిస్తున్నందున మొక్కలకు సకాలంలో నీటిని అందించి రక్షించాలని నిర్వాహకులను ఆదేశించారు. దండేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఈ.జి.ఎస్. ఎ.పి.ఓ. దుర్గాదాస్, పంచాయతీ కార్యదర్శులు సునీత, సుష్మ, సనంద, నాగరాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్పై అవగాహన కొరకు

# ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ కేంద్రం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు



వినియోగించుకునే విధానాన్ని తెలుసుకునేందుకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయడం జరిగిందని, ఇందు కొరకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. భారత రాజ్యాంగం సామాన్య పౌరులకు అందించిన వజ్రాయుధం ఓటు హక్కు అని, వయస్సు అర్హత కలిగి, ఓటరు జాబితాలో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

సూర్య

బుధవారం 21 ఫిబ్రవరి , 2024

# మేడారం జాతరకు వెళ్లే భక్తుల కు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము

## - ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సాల్మన్






**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి మేడారం జాతరకు సమ్మక్క,సారలమ్మను దర్శించుకుని, తమ మొక్కులను తీర్చుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళ్తున్నారు.టి ఎస్ ఆర్ టి సి భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాలలో ఆర్టీసీ క్యాంపు రీజనల్ మేనేజర్ సాల్మన్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల డిపో నుండి 140 బస్సులు నడుపుతున్నామని,24 గంటలు బస్సులు నడుస్తాయని భక్తులు ఎటువంటి తొందరపాటు లేకుండా సౌకర్యంగా ప్రయాణం చేయాలని కోరారు జడ్పీహెచ్ఎస్ లో భక్తులు వేచి ఉండడానికి టెంటు,త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించామని అన్నారు.మంచిర్యాల డిపో మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ ఈనెల 21,22 ,23, మేడారంలో జరిగే అతిపెద్ద కుంభమేళా అయినా సమ్మక్క సారలమ్మ జాతర కోసం భక్తులు మంచిర్యాల ప్రాంతం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లి అవకాశం ఉండడంతో ఆర్టీసీ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ మంచిర్యాల లో క్యాంపు నిర్వహించి తమ సిబ్బందితో భక్తులకు జాతర ప్రయాణంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి కృషి చేస్తున్నామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కనిపిస్తున్నామని వెల్లడించారు. కావున మంచిర్యాల ప్రాంతానికి చెందిన భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### విజయసంకల్పయాత్రను

# విజయవంతం చేయాలి



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల్ పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో మంగళవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన మంచిర్యాల జిల్లాలో ప్రారంభం కాబోతున్నటువంటి విజయసంకల్పయాత్ర కొమరం భీం క్లస్టర్లో ప్రారంభమవుతుంది.ఈ విజయసంకల్ప యాత్రను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. భారతదేశానికి నరేంద్ర మోడీ చేసినటువంటి గొప్ప పనులు,తెలంగాణ రాష్ట్రానికి బిజెపి చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు చేరవేసే విధంగా విజయ సంకల్ప యాత్ర సాగుతుంది.23 వ తేదీ మంచిర్యాల జిల్లా తాండూర్లో ప్రారంభమై 24వ తేదీ ఉదయం ఇందారంలో ముగుస్తుంది.ఈ యాత్రను జిల్లా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు,ఆకుల అశోక్ ,బండి మల్లికార్జున్,బోయిని హరికృష్ణ ,ప్రభాకర్ రావు,బొద్దుల మల్లేష్,ముద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఐదు చోట్ల విజయ సంకల్ప యాత్ర పేరుతో బస్సు యాత్రలకు శ్రీకారం చుట్టిందని ఈ బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బెల్లంపల్లి నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ అమురాజుల శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన బస్సు యాత్ర మంచిర్యాల జిల్లా తాండూర్ మండలానికి చేరుకుంటుందని అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ నుండి రోడ్ షో గా వెళ్లి మార్కెట్ ఏరియా కాంటా వద్ద బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు



బిజెపి జాతీయ,రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరుకానున్నారని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అధికారంలోకి రాబోతుందని నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా కార్యదర్శి కోయిల్కర్ గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేవెల్లి రాజలింగు,సీనియర్ నాయకులు బి.కేశవరెడ్డి,రాజులాల్ యాదవ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి,బిజెపి పట్టణ కార్యదర్శి గాండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్

# మైనారిటీకి అవకాశం ఇవ్వాలని

## - ఖానాపూర్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శోకత్ పాషా

**ఖానాపూర్ రూరల్ ,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో మంగళవారం మైనారిటీ నాయకుల తరపున నూతనంగా నియమించబోయే మార్కెట్ కమిటీ చైర్మన్‌లలో ఖానాపూర్ నియోజకవర్గంలో కనీసం ఒక్కటైనా మైనారిటీకి కేటాయించాలని కోరారు. వివిధ మండలాలలో వివిధ రిజర్వేషన్లు ముందుగానే ఇవ్వడంతో ఖానాపూర్ మండలంలోని మార్కెట్



కమిటీ చైర్మన్ పదవి ఒక మైనారిటీకి అవకాశం ఇవ్వాలని తద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కోరడం జరిగింది.ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీఖానాపూర్ ఎమ్మెల్యే అధిష్టానం, పరిగణలోకి తీసుకొని ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మైనారిటీ కి అవకాశం ఇప్పిస్తారని భావిస్తూ ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.

# ప్రోటోకాల్ ఉల్లంఘించారు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంపల్లి మండలంలో ప్రోటోకాల్ ఉల్లంఘించారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ గోమాస శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సింగం గణేష్ గౌడ్ లు మాట్లాడారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి మండలంలో సోమవారం పెర్కపల్లి, బట్వాన్పల్లి గ్రామాల్లో అధికారికంగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. కాని పనుల ప్రారంభోత్సవ సమాచారాన్ని ఎం పీ పీ కి, ఆ పరిదిలో గల ఎం పీ టీ సీ లకు సమాచారం ఇవ్వక పోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనగా తాము పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి తాము రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు సహకరిస్తామని వారు స్పష్టం చేశారు. కానీ దళిత ఎంపీపీకి సమాచారం లేకుండా కించపరిచే విధంగా అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘించారని వారు ఆరోపించారు. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే తమను కలుపుకొని పనిచేయాలని అందుకు పూర్తిగా సహకరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు గుర్రాల రాయమల్లు, తళ్ళపల్లి అశోక్ గౌడ్,నాయకులు రామటెంకి మల్లేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్,గొలిసెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడవద్దు

**- విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి - పర్సంటేజీ కన్నా విజ్ఞానం పెంచుకోవడం మిన్న - బెల్లంపల్లి సీఐ అఫ్జలుద్దీన్**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థిని విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం వంటి నేరపూరిత చర్యలకు పాల్పడవద్దని బెల్లంపల్లి సిఐ అఫ్జలుద్దీన్ సూచించారు. మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఈ మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.



**ఎంత నేర్చుకున్నామన్నది ముఖ్యం..**

విద్యార్థి జీవితమనేది ప్రతి వ్యక్తి భవిష్యత్తుకు కీలకమైన దశ అని.. ఈ దశలో ఎన్ని మార్కులు వచ్చాయి అనేదానికన్నా భవిష్యత్తుకు ఉపయోగపడే విషయాలు ఎంత నేర్చుకున్నామన్నది ముఖ్యమని సీఐ అఫ్జలుద్దీన్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు టీనేజీలో పలు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ నేరపూరిత అలవాట్లకు గురయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల స్థితిగతులు, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.

**పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు..**

ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ కళాశాలకు విచ్చేసి తమ విద్యార్థులకు ఎన్నో సామాజిక స్పృహ కలిగించే విషయాలపై అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులంతా ప్రతిరోజు కళాశాలకు హాజరై క్రమశిక్షణగా మెలుగుతూ డిగ్రీ పట్టా పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీలత, సిఐ అఫ్జలుద్దీన్, ఎస్సై నరేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరుగుతు ఇంటి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఖానాపూర్ టౌన్ ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది సాయిరాజ్, సురేష్, సంతోష్, రమేష్ గౌడ్ లు ఇంటింటికి తిరుగుతూ ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీలో నివాస గృహం ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి పన్ను చెల్లించి ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరినారు. సకాలంలో పన్ను చెల్లించితే ఎటువంటి అపరాధ రుసుము చెల్లించవలసిన అవసరం లేదు అన్నారు. సకాలంలో ఇంటి పన్ను చెల్లించని వారు అపరాధ రుసుముతో చెల్లించవలసి ఉంటుందని ప్రజలకు సూచించారు. ఖానాపూర్ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు ఇంటి పన్నును సకాలంలో చెల్లించి సహకరించాలని కోరినారు.



## ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాపాడుకుంటా: ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

తాండూరు మండలం నుండి భారీ మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలందరికీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించుటకు నేను సిద్ధంగా ఉన్నానని ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా పరిపాలన సాగిస్తానని ఈ సభ ముఖంగా ప్రజలకు తెలియజేస్తున్నాను వారు అన్నారు.



## తెలంగాణ అమరవీరుడు యాదయ్య 14 వ వర్ధంతి వేడుకలు

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

ఐబి చౌరస్తాలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న పద్మశాలీల ముద్దుబిడ్డ సర్దార్ సిరిపురం యాదయ్య 14 వ వర్ధంతిని భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించినారు.అమరుడు యాదయ్య చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తొలి తెలంగాణ దశ,మలిదశ ఉద్యమంలో పద్మశాలీల పాత్ర మరువలేనిదని మూడు తరాల ఉద్యమ నాయకుడు తెలంగాణ జాతిపిత ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ,టైగర్ ఆలే నరేంద్ర, సిరిపురం యాదయ్య లాంటి ఎందరో దేశం కోసం, స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు ఇచ్చిన చరిత్ర పద్మశాలీలదని,చేనేత కార్మికులదని కొనియాడారు.చేనేత కార్మికులను పద్మశాలీలను విస్మరించిన ఏ ప్రభుత్వాలకు కూడా మనుగడ ఉండదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను జనాభా దమాశ ప్రకారము అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గంలో కూడా పద్మశాలీలకు స్థానం కల్పించాలని,అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,తెలంగాణ ఉద్యమకారులకు ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక,భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,నాయకులు శ్రీనివాస్ ఎస్ రాములు,సిహెచ్ చంద్రమౌళి,ఆర్.రాజేశం,ఆర్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా పరిషత్ సీ.ఈ ఓ అనిల్ కుమార్

**పెంచికల్ పేట,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండల పరిషత్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన జిల్లా పరిషత్ సీఈఓ అనిల్ కుమార్ పెంచికల్పేట్ మండలంను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి మండలంలోని పలు గ్రామాల పరిస్థితిలను గురించి ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ అధికారి గంగా సింగ్ కు ఎండా కాలం సమిపిస్తుడటంతో కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పెంచికల్పేట్ మండలంలో అన్ని గ్రామాలలో నీటి సమస్య గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనుల గురించి ఏపిఓ అడిగి తెలుసుకున్నారు. మండలంకు విచ్చేసిన జిల్లా పరిషత్ సి ఈ ఓ ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. వీరితోపాటు జాజిమొగ్గలా శ్రీనివాస్ అదేవిధంగా మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



గుండారపు లలిత జన్మదినం సందర్భంగా సాయి భోజన్

## గర్భిణులకు బాలింతలకు రోగులకు అన్నదానం

**- ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం**

**- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు ఉపాధ్యాయులు గుండారపు చక్రపాణి సార్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు సేవకులు,ఇగురపు భాస్కర్, వేల్పుల రాజేందర్, ఎస్ కె కరిష్మా , యస్ డి షాహీన్,ఆరుట్ల మౌనిక, కాంపల్లి శ్రవిద్య, త్రయాక్షర్ ఆసుపత్రి సిబ్బంది, సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికి ఆదర్శప్రాయం ...... జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్

( మొదటి పేజీ తరువాయి )





ఈ సందర్భంగా జిల్లా పాలనాదికారి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని





అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 1739, ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ తాండాలో జన్మించారని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. హింస, మత్తు,ధూమ పానాలకు దూరంగా వుండాలని హితువు పలికి యావత్ ప్రజానికానికి ఆదర్శంగా నిలిచారని,బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి, గిరిజనులకు ఆదర్శప్రాయుడు దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త , సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతో కృషి చేశారని, వారి అభివృద్ధికి, తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలల్ మహరాజ్ చూపిన మార్గంలో పయనించి, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. చిన్న తనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడే వారని, బంజారాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్, వెడ్మ బొజ్జు మాట్లాడుతూ సేవాలాల్ ప్రజల మేలుకోసం అనేక ఉద్యమాలు చేశారని, చెడు అలవాట్లకు దూరంగా వుండాలని బోధించేవారని , ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరు ఆచరించాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని , వారు చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీస్కోవాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూరు ఆర్కే6 కొత్తారోడులో జాతీయ రహదారినీ ఆనుకొని మున్సిపాలిటీకి సబంధించిన స్థలాన్ని గడ్డం శంకర్ అనే వ్యక్తి కబ్జా చేసి అక్రమ కట్టడాలు చేస్తునదని స్థానిక ప్రజలు బొడ్డు ప్రభాకర్, సాల్మన్ రాజు, నూరుద్దీన్ సమ్మయ్య ఆరోపించారు. ఎంతో కాలంగా మున్సిపాలిటీ స్థలంలో బస్ షెల్టర్ మూత్ర శాలలు కట్టించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారని అలాంటి స్థలం ఇపుడలో అక్రమంగా కట్టడాలు చేపడుతున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని నస్పూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఆదివాసీ ఆడబిడ్డ నీ ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..ఆత్రం సుగుణ

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఆశవాహ అభ్యర్థి ఆత్రం సుగుణ మంగళవారం సోనాల మండల కేంద్రం లో వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలను మర్యాద పూర్వకముగా కలిసి నన్ను మీ ఇంటి ఆడబిడ్డ గ ఆదరించి నా మీద ఇంత ప్రేమభిమానాలు చూయిస్తు న్నాందుకు నేను చాలా అదృష్టవంతురాలిని అని ఇదే విధంగా ఇంతే ప్రేమభిమానాలతో నన్ను పార్లమెంట్ కి పంపియండి, ఖచ్చితంగా ఈ ప్రాంత అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలయజేశారు,, ఈ కార్యక్రమం లో సోనాల మండల అధ్యక్షులు గుడాల శేఖర్, బీసీ సెల్ నియోజకవర్గమ్ జంగాలా భోజన్న, బజార్హత్నూర్ మాజీ మన్దల్ ప్రెసిడెంట్ శేఖర్ సామానపల్లి, సీనియర్ నాయకులు గంగారెడ్డి, సుధాకర్,గోరెమియా, చెట్లపెల్లి అశోక్, అడప శివుడు, ఇళ్తేపు రమణ, సంటెన్న, లోలపు పోశెట్టి, జలపతి, కాకజీ సాకేరా సుధాకర్ సాకేరా అంకుష్, యువనాయకులు, మద్దెల మహేష్, పరుశరామ్, దత్తు, సందీప్, రాజు, సుందల్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడాల అనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యుడిని సన్మానించిన బండి ప్రభాకర్ యాదవ్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 20 సూర్య మేజన్ న్యూస్**

హైదరాబాద్ ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పెద్ద కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌కి రాజ్యసభ ఇవ్వడంతో బెల్లంపల్లి నియోజకవర్గం నుండి యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ యాదవ్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మల్ల గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురాజన్న యాదవ్ కొమ్ము రాజన్న యాదవ్ శ్రీనివాస్ యాదవ్,రాజేష్ యాదవ్,సాయి కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్ నగర్ టౌన్,ఫిబ్రవరి 20 సూర్య మేజన్ న్యూస్**

పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరంలో 34 మంది హాజరు కాగా వారిలో 9 మందికి శస్త్ర చికిత్స అవసరమని కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఆపరేషన్ అవసరమున్న పేషెంట్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారిచే ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఫౌండేషన్ అధ్యాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత తెలిపారు.



## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### - జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్ నగర్ టౌన్,ఫిబ్రవరి 20 సూర్య మేజన్ న్యూస్**



పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్ ఆడిటోరియంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ విజయసంకల్పయాత్ర సన్నాహక సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర 22వ తేదీన జైనూర్ ఆసిఫాబాద్ మండలంలో ప్రారంభమవుతుందని 23వ తేదీన కాగజ్నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద బహిరంగ రోడ్ షో నిర్వహించిన పడుతుందని విజయ సంకల్ప యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి వర్యుడు కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు. సంకల్పయాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం నాయకులు మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండలంలోని బోరిగామ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ భాహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన అనిల్ జాదవ్ క్రీడకారులకు బాహుమతులు ప్రధానం చేశారు అనంతరం అనిల్ జాదవ్ మాట్లాడుతు క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుంది క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి టోర్నమెంట్‌లు దోహద పడతాయని అన్నారు యువకులు క్రీడల్లో రాణిస్తూనే సమాజాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలుఅభిమానులు బోరిగామ గ్రామస్తులు,పెద్ద ఎత్తున్న క్రీడాకారులు యువకులు హాజరయ్యారు.



### భైంసాలో ఘనంగా ప్రారంభమైన

# బిజెపి విజయ సంకల్ప బస్సుయాత్ర

**భైంసా,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన విజయ సంకల్ప బస్సు యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర 5500 కిలోమీటర్ల వరకు కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పాలన రజాకారుల పాలనను గుర్తుకు తెచ్చే విధంగా కొనసాగుతుందని అన్నారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని కొనియాడారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వెనుకంజ వేస్తుందని అన్నారు. అంతేకాకుండా కరోనా వ్యాధికి వ్యాక్సిన్ తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోడీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ మంత్రి సుసింద్రీ, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, బిజెపి ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, పాయల్ శంకర్, హరీష్ పాల్వాయి, నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కుబీర్ వారసంతను మార్చాలని అధికారులకు గ్రామస్తుల వినతి

**కుబీర్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న వారసంతను కుబీర్ గ్రామంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ రోడ్డుకు మార్చాలని కోరుతూ పలువురు కుబీర్ గ్రామస్తులు పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందిచారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ వారసంత సమయంలో రోడ్డుపై కూరగాయల అమ్మక,విక్రయ దారుల వల్ల రహదారి రద్దీగా మారి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని,ఒక్కో వాహనం మార్కెట్ నుంచి బయటకు వెళ్లాలంటే 40 నిమిషాల సమయం పడుతుందన్నారు.అలాగే పాత బస్టాండ్-కొత్త బస్టాండ్ రోడ్డుపై ఎక్కువగా వాహన రద్దీ ఉండదని,అంతేకాక మార్కెట్ గ్రామం మధ్యలో వుంటే అందరికి సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.కాబట్టి అధికారులు మార్కెట్ ను తరలించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి,గాజుల దత్తాత్రి,బొమ్మిడి విలాస్, కందుర్ శ్రీనివాస్,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



## గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి

### -మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముథోల్, 20ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి చేస్తానని ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముథోల్ లోని కొత్త బస్టాండ్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముథోల్ వీడిసి అధ్యక్షులు నారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల మద్దతు ఇస్తే గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు పాటుపడతానని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, నాయకులు జీవన్, సంగోళ్ల పోతన్న, తదితరులున్నారు.



### 100 సంవత్సరాల తర్వాత

## ఇంటి దైవాన్ని దర్శించుకున్న రాగి పరిహారం ( శేండే)

**తలమడుగు,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామానికి చెందిన మాలి కులస్తులైన రాగి పరిహారం (శేండే) కుటుంబానికి చెందిన 25 కుటుంబాలు ఈ గ్రామం నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రాపూర్ జిల్లాలో షిండేవాయి తాలూకా గ్రామం జునడ లో వాళ్ల ఇంటి దైవమైన వాగోబా (పులి) దేవస్థానాన్ని 100 సంవత్సరాల తరువాత రాగి పరివారం (శేండే) కుటుంబీకులు మంగళవారం రోజు వాళ్ళ దైవాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వాళ్ళ కుటుంబీకులు , ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని మొక్కుకున్నట్లు అదిలాబాద్ జిల్లా మాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాగి రామ్ కిషన్ పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఇంటి దైవాన్ని దర్శించుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందని రాగి పరిహారమంతా రోజంతా సంతోషంగా గడిపారని ఒక్కసారైనా ఈ దైవాన్ని దర్శించుకోవాలన్న మా పిల్లల కల నెరవేరిందని రాగి పరిహారం (శేండే) సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో రాగి రాం కిషన్, రాగి ఈరన్న, రాగి పాండు, రాగి సంతోష్, రాగి మహదేవ్, సమస్త రాగి పరిహారం పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజ్ వీర్

**నేరడిగొండ,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనులను అందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలిపారు అంతేకాకుండా పనులను అందరు కూడా సక్రమంగా చేస్తే సరైన డబ్బులు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ వీర్ ఏపీవో వసంత్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ ఫీల్డ్ అసిస్టెంట్ లత,ఉపాధిహామీ కూలీలు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముథోల్, ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. మంగళవారం ముథోల్ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని వెల్లడించారు. ముథోల్ లో 31లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. రోడ్ల నిర్మాణంలో రాజీపడొద్దని సూచించారు. అధికారులు సైతం పక్షపాత ధోరణితో వ్యవహరించవద్దని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందే విధంగా చూడాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ- జడ్పిటిసి ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి సత్తాచాటాలని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్ ఖాన్, ఎంపీటీసీలు సరళ శ్రీనివాస్ గౌడ్, దేవోజి భూమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముథోల్ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, విడిసి అధ్యక్షులు నారాయణ, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, కిషన్ పాతంగే, గోవింద్ పటేల్ అజీజ్,వాహజ్,ముత్యం రెడ్డి,నాగేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యా ప్రతినిధి,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జరుగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల



భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శైలజతో కలిసి విద్యాశాఖ అధికారులతో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి మార్చి 16వ తేదీ వరకు ఇంటర్మీడిట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 5 వేల 455 మంది (జనరల్), 1 వేయి 106 మంది (ఒకేషనల్), ద్వితీయ సంవత్సరంలో 5 వేల 975 మంది (జనరల్), 1 వేయి 160 (ఒకేషనల్) విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వేసవికాలం అయినందున ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలలో అంతరాయం లేని వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 645 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ల కొరకు ఆన్లైన్లో https://tsbie.cgg.gov.in/home.do వెబ్సైట్లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శరత్ కుమార్, పి. నగేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి అదృశ్యంపై కేసు నమోదు..ఎస్సై రాజశేఖర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్.**



బాలుడు అదృశ్యంపై తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు మంగళవారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు మందమర్రి పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణంలోని మొదటి జోన్ శిశుమందిర్ పాఠశాల సమీప ప్రాంతానికి చెందిన రేగుల మణి అలియాస్ శివమణి(17) అను బాలుడు సోమవారం మధ్యాహ్నం నుండి అతని ఆచూకీ లభించకపోవడంతో అతని తల్లి రేగుల సరిత మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# సీఐ పురుషోత్తమచారిని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**నిర్మల్ ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణ సీఐ కె. పురుషోత్తం చారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ విగ్రహం ముందు పరిసర ప్రాంతంలో తోపుడు బండ్లు, గుట్కా, పాన్పరాగ్, వంటి మత్తుపదార్థాలు విక్రయిస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు కోరారు ఇందులో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరను పండుగలా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యా ,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా జిల్లాలో వేడుకలను ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్



చాంబర్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి జాతర సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వేడుకలకు హాజరయ్యే భక్తులు సహకరించాలని, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరుగనున్న జాతరలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నియంత్రించి కాలుష్య రహితంగా జాతర జరుపుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, రవాణా సౌకర్యం, త్రాగునీరు తదితర అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రీన్కోర్ సమన్వయకర్త గుండేటి యోగేశ్వర్‌బీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**మంచిర్యా ప్రతినిధి,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

2023 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే మైనార్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేట్ / డాక్టోరల్ కోర్సులు చదువుటకు, స్కాలర్షిప్ / ఫైనాన్షియల్ అసిస్టెన్స్ మంజూరు కొరకు అర్హత గల మైనార్టీ విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీల అభ్యర్థులు అన్ని అర్హత ప్రమాణాలు నెరవేర్చిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ఆగస్టు 1, 2023 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య కాలంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆన్లైన్లో www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా మార్చి 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సామాజిక న్యాయం పై ప్రజల్లో అవగాహన రావాలి

## - సామాజిక న్యాయస్ఫూర్తితో విఏ సి సి పనిచేస్తుంది

## - కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె అడ్వకేట్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

సామాజిక న్యాయం సచ్చిపోయిందని విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె అడ్వకేట్ అన్నారు. మంగళవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏండ్లు కావొస్తున్న..సామాజిక న్యాయం అందనిద్రాక్ష గానే మిగిలిందిన్నారు. సామాజిక న్యాయస్ఫూర్తితో రూపుదిద్దుకున్న రాజ్యాంగంపై ప్రమాణం చేస్తూ.. అధికారంలోకి వస్తున్న పాలకులు.. ఆ స్ఫూర్తిని మరుస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో సమన్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ వనరులు, సంపదపై ప్రజలందరికీ సమాన వాటాలు దక్కడమే సామాజిక న్యాయమని ఆయన అన్నారు. సామాజిక న్యాయం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ.. సామాజిక న్యాయస్ఫూర్తితోనే విఏసిసి పనిచేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విఏసిసి సభ్యులు దుర్గం వెంకటేష్, మాదాసు శ్రీకాంత్ యాదవ్, కలవల సతీష్ కుమార్, అరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుదల

**వాగేశ్వర కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మన్**

**లక్షెటిపేట,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదలతో నేర్చుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని వాగేశ్వర కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మన్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో వాగేశ్వరి కళాశాల వీడ్కోలు వేడుక సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. విద్యార్థులు వారి కలలను నిజం చేసుకోవడానికి నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి భావాలతో మెలుగుతూ ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఇదే వాగేశ్వరి కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించడం ద్వారా మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వీడ్కోలు వేడుకలో విద్యార్థులు రూపొందించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, నరేష్, రమణ, వంశీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వనదేవతల గద్దెకు చేరిన కంక వనం- ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ



జాతర ఉత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గిరిజన జాతరలో ముఖ్యమైన కంక వనాన్ని గిరిజన పూజారులు, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు అమ్మవార్ల గద్దెలకు చేర్చారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం మనోహర్, ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుండి 24 వరకు ఆర్కే 1ఏ గనిపై నిర్వహించా సమ్మక్క సారలమ్మ జాతరకు పట్టణ, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఉద్యోగులు అందరు విచ్చేసి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కేపి ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఆర్కే 1ఏ గని మేనేజర్ జయంత్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## భోథ్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక

**భోథ్ టౌన్,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**



భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రైతు నాయకుడు బొడ్డు గంగారెడ్డి ని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పశుల చంటి తెలపడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి రాష్ట్రంలోనే మొదటి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సితక్కకి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్‌కి, భోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్‌కి భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరఫున ధన్యవాదాలు తెలుపురు ,పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని, బొడ్డు గంగారెడ్డి సేవలను గుర్తించి అవకాశం కల్పించడంపై పార్టీ శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

## ఆపదలో మేమున్నాం అంటున్నా బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు

**భైంసా,ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ లో మీనా అనే పేషంట్ కు ఆపరేషన్ కొరకు ఏ పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది. వెంటనే ఆసుపత్రి సిబ్బంది సురేష్ బ్లడ్ డోనర్స్ గ్రూపు సమాచారం అందించారు.గ్రూప్ ద్వారా విషయం తెలుసుకున్న జంగమొల్ల దత్తు అనే యువకుడు జీవన్ ధార రక్తనిధి కేంద్రానికి వచ్చి ఏ పాజిటివ్ రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.ఇప్పటివరకు యువకుడు నాలుగు సార్లు రక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకుడిని ఆసుపత్రి సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బందు,సతీష్ మహారాజ్,సురేష్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గోపి,తదితరులు పాల్గొన్నారు.

## తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల తవక్కల్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు,తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ ఎండి అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంతో వారి విద్యా సంస్థల చైర్మెన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని అందచేశారు. కార్యక్రమనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ చాక్లెట్లు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలోని సమస్యలను పరిష్కరించాలి

**-నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకెట మహేష్ బాబు**

**భైంసా,ఫిబ్రవరి20,సూర్య మేజర్ న్యూస్ :**

భైంసా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్మల్ జిల్లా పిడి విజయలక్ష్మి,మండల పరిషత్ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకెట మహేష్ బాబు ఉపాధి హామీ పథకంలోని లోటుపాట్లపై గళమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలిక




పేరిట జాబ్ కార్డ్ ఇవ్వడం,ఊళ్ళో లేక పోయినా,పని చేయక పోయిన రిజిస్టర్ లో పేర్లు నమోదు చేసుకోవడం,వికలాంగులకు పని కల్పించకపోవడం,కూలి డబ్బులు తక్కువగా ఇవ్వడం,తదితర అంశాలపై నిలదీయడం జరిగింది.అదేవిధంగా ఉపాధి హామీ పనిలో కూలీలకు గడ్డ పార,తట్ట,పని ముట్లు గత కొన్ని సంవత్సరాలుగా ఇవ్వడం లేదన్నారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పథకం కొనసాగే ప్రాంతంలో టెంట్,మంచి నీళ్ళ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వీరితో పాటుగా వికలాంగుల సంఘం జిల్లా నాయకులు రాజు,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతరలో ముందస్తు భద్రత చర్యలపై సమావేశం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా ఆర్కే వన్ ఏ గని సమీపంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ



సమ్మక్క సారక్క జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా ముందస్తు భద్రత చర్యలపై బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సబ్ డివిజన్ అధికారులతో మంగళవారం జాతర ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ జాతర జరిగే ఈ నాలుగు రోజులు విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఒక్క పోలీస్ వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ, బెల్లంపల్లి సిఐ, రామకృష్ణపూర్ ఎస్సై జి శేఖర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణయ్య

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణయ్య, మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ లు విద్యార్థులకు సూచించారు. మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ డే ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎం క్రిష్ణయ్య అధ్యక్షతన మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణయ్యను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అలరించాయి. అనంతరం కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి ఉషారాణి, కె చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు, కె జగన్మోహన్, ఎస్ మహేష్, ఈ ప్రభాకర్, బి ప్రదీప్, ఎం కోటేశ్వర్, వి శ్రీకాంత్, ఎండి వజీర్, సిహెచ్ బానేష్, కె నరసింహ, సిహెచ్ సతీష్, ఏ అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-1 ఏ సమ్మక్క సారక్కను దర్శనానికి సర్వం సిద్ధం

**మందమర్రి ఏరియా జిఎం: ఏ మనోహర్**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సమీపంలో ఆర్కే వన్ ఏ గని వద్ద సమ్మక్క సారక్క జాతరలో భాగంగా కంక వనం పూజ మహోత్సవాన్ని ముఖ్యఅతిథి జి.ఎం ఏ మనోహర్, ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది, జి.ఎం మాట్లాడుతూ.. 21 వ తేదీ బుధవారం వారం నుండి 24 వ తేదీ శనివారం వరకు నిర్వహించే శ్రీ సమ్మక్క సారక్క జాతరకు చుట్టపక్కల గ్రామాల ప్రజలు ఉద్యోగులు అందరూ సకాలంలో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులను పొందవలసిందిగా వారు కోరారు, ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఆర్కే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు,జయంత్ ఆర్కే వన్ ఏ గని మేనేజర్, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.